
సాక్షి
పల్నాడు
ఆదివారం । 25 । ఆగస్టు । 2024



అమ్మవారికి సారె సమర్పణ

సత్తెనపల్లి: పట్టణంలోని త్రిశక్తి దుర్గాపీఠం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారికి సారె సమర్పించారు. మహిళలు మొక్కులు తీర్చుకున్నారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 589.80 అడుగుల వద్ద ఉంది. కుడికాలువకు 9,076 క్యూసెక్కులు వదిలారు.



కృష్ణాష్టమి వేడుకలు

వెల్దుర్తి: మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని సందడి చేశారు.

ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక పరిష్కార వేదికకు 16 అర్జీలు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, జేసీ సూరజ్ ధనుంజయ్

నరసరావుపేట: ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సత్వరమే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో వారి కోసం నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధ్యక్షత వహించి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 16 మంది వద్ద అర్జీలు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులకు ఆయా అర్జీలను అందజేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇక నుంచి ప్రతి నెలా నాలుగో శనివారం ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీల కోసం నిర్వహించే సమస్యల పరిష్కార వేదికను జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జేసీ సూరజ్ ధనుంజయ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



డాక్టర్ల ప్రాణాలకు రక్షణ అవసరం



ప్రాణాలు పోసే డాక్టర్ ప్రాణాలకు రక్షణ కావాలి. రేయింబవళ్లు శ్రమించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాం. ప్రతి రోగిని మా కుటుంబసభ్యునిగా చూసుకుంటాం. అటువంటి డాక్టర్లపై దాడులు, అఘాయిత్యాలు జరగటం తీవ్రంగా కలచివేస్తుంది. ప్రధానంగా మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. కోల్‌కతాలో మహిళా డాక్టర్‌పై లైంగికదాడికి పాల్పడి ప్రాణాలు తీయటం తమను కలచివేసింది. సభ్య సమాజం తలదించుకునే ఘటన ఇది. మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలి.

-డాక్టర్ ఇమ్మడిశెట్టి అమూల్య, పీహెచ్‌సీ, దాచేపల్లి

రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వాలదే..



కోల్‌కతాలో మహిళా డాక్టర్‌పై లైంగిక దాడిచేసి హత్య చేసిన ఉన్మాదులను కఠినంగా శిక్షించాలి. డాక్టర్ల వృత్తి పవిత్రమైనదిగా భావించి కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న యువ డాక్టర్‌ని పాశవికంగా హత్య చేయటం హేయమైన చర్య. డాక్టర్లు, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించే బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలి. డాక్టర్లపై దాడులు చేసేందుకు భయపడే పరిస్థితులు కల్పించాలి. కులాలు, మతాలు చూడకుండా వైద్య సేవలు అందించే డాక్టర్లు, వైద్య సిబ్బందిపై దాడుల నియంత్రణకు కమిటీలు ఏర్పాటు చేయడంతోపాటు అవసరమైతే చట్టాలు చేయాలి.

-డాక్టర్ కనుమూరి విక్రాంత్, క్రాంతి నర్సింగ్ హోం, నారాయణపురం

హే కృష్ణా.. ముకుందా... మురారీ...



చిన్ని కృష్ణుడి వేషధారణలో ఉట్టి కొడుతున్న విద్యార్థులు

చిలకలూరిపేట: శ్రీకృష్ణాష్టమి ముందస్తు వేడుకలు పట్టణంలోని మోడరన్ స్టెల్లార్ స్కూల్‌లో శనివారం నిర్వహించారు. ఈ వేడుకలలో చిన్నారులు, చిన్ని కృష్ణులు, యశోద, గోపికల వేషధారణలో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో సందడి చేశారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారి కృష్ణులు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థల చైర్మన్ చేబ్రోలు మహేష్, ప్రిన్సిపాల్ దేవులపల్లి ఫణికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరేశ్వరుని పవిత్రోత్సవాలు ప్రారంభం



పవిత్రోత్సవ మహామండపారాధనలో బాలచాముండికా సమేత అమరేశ్వరుని ఉత్సవమూర్తులు

అమరావతి: ప్రసిద్ధ శైవక్షేత్రమైన అమరావతిలోని అమరేశ్వరాలయంలో శనివారం నుంచి పవిత్రోత్సవాలను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. తొలిరోజు దాతలు యార్లగడ్డ ఉపేంద్ర, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో వేదపండితులు ఉదక శాంతి, ఆలయ శుద్ధి, ప్రధాన, ఉపాలయాల మూర్తులకు స్నపనాభిషేకాలు, అర్చనలు చేశారు. అగ్నిమథనం, హోమాలు నిర్వహించారు. ఆదివారం జరిగే రెండవ రోజు పవిత్రోత్సవాలలో మండప పూజలు, దీక్షాహోమాలు, మూలమంత్ర హవనములు, రుద్రహోమం, పవిత్రారోపణం, చండీహోమం నిర్వహిస్తామని ఆలయ స్థానాచార్యుడు కౌశిక చంద్రశేఖరశర్మ తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఆలయ ఈఓ వేమూరి గోపినాథశర్మతోపాటు భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలు ప్రారంభం

రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు



క్యారమ్స్ ఆడుతున్న క్రీడాకారులు

చిలకలూరిపేట: ఏపీ స్టేట్ శ్రీ గిరిరాజు కృష్ణమూర్తి మెమోరియల్ సెకండ్ ర్యాంకింగ్ రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలు సీఆర్ క్లబ్ ప్రాంగణంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఏపీ క్యారమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు కొనసాగనున్న పోటీలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యారమ్స్ క్రీడాకారులు మంచి ప్రతిభను కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పోటీలు నిర్వహిస్తున్న సీఆర్ క్లబ్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర క్యారమ్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి షేక్ అబ్దుల్ జలీల్ మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇందులో మహిళలు, పురుషులకు వేర్వేరుగా నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహించి ఆరు స్థానాలను ఎంపిక చేసి రాష్ట్ర జట్టును ప్రకటిస్తామని తెలిపారు.

హోరాహోరీగా పోటీలు

రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్యారమ్స్ క్రీడాకారులతో తొలిరోజు పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. మొత్తం 12 బోర్డులు ఏర్పాటు చేసి రౌండ్లవారీగా పోటీలు నిర్వహించారు. తొలిరోజు పోటీలలో మొదటి రౌండ్ ముగిసేసరికి నెల్లూరుకు చెందిన షేక్ అల్లాబక్షు గుంటూరుకు చెందిన పి వెంకటేశ్వర్లుపై విజయం సాధించారు. గుంటూరు చెందిన ఎండీ సాదిక్ విశాఖపట్నంకు చెందిన పి వెంకటేష్‌పై, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన శ్రీనుబాబు గుంటూరుకు చెందిన ఎస్ ఆనందరావుపై, గుంటూరుకు చెందిన ఎ రాజా కడపకు చెందిన ఎం మహబూబ్ బాషపై విజయం సాధించారు. మహిళల విభాగంలో తిరుపతికి చెందిన టి రాజేశ్వరి విశాఖపట్నంకు చెందిన కె భవానీపై విజయం సాధించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లగుండ్ల అజయ్‌బాబు, కార్యదర్శి బోయపాటి రవితేజ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కుర్ల శ్రీనివాసరావు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్వీ రమణమూర్తి, టోర్నమెంట్ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ శర్మ పాల్గొన్నారు. టోర్నమెంట్ చీఫ్ రిఫరీగా డీఎస్ఆర్ మూర్తి, అసిస్టెంట్ చీఫ్ రిఫరీగా ఎండీ సిరాజ్ బాష వ్యవహరించారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు

నరసరావుపేట: ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కృష్ణాష్టమి పండగను పురస్కరించుకొని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

నేడు అంతర్ జిల్లాల ఈత పోటీలు

నరసరావుపేటఈస్ట్: శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల స్విమ్మింగ్ పూల్‌లో ఆదివారం 10వ సీనియర్ బాల బాలికల అంతర్ జిల్లాల ఆక్వాటిక్ చాంపియన్‌షిప్ (ఈత) పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాపట్ల జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోటీలలో దాదాపు 150మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు.

27 నుంచి సెల్ఫ్ అసెస్‌మెంట్-1 పరీక్షలు

నరసరావుపేట ఈస్ట్: జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాలలో పనిచేస్తున్న పాఠశాలల్లో ఈనెల 27వ తేదీ నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు సెల్ఫ్ అసెస్‌మెంట్-1 పరీక్షలు నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ యాజమాన్యంలోని 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ మండలి (డీసీఈబీ) నుంచి పాఠశాలలకు ప్రశ్నపత్రాలను పంపిణీ చేయనున్నట్టు వివరించారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సీబీఎస్ఈ పాఠశాలలకు ప్రశ్నపత్రాలు అందజేస్తామన్నారు. ప్రశ్నపత్రాలు ఈనెల 26వ తేదీన మండల వనరుల కేంద్రం (ఎంఆర్సీ)లకు చేరతాయని తెలిపారు. కాగా, జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు ఆయా తేదీలలో పాఠశాల స్థాయిలో ప్రశ్నపత్రాలను తయారు చేసుకొని పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు.

పులిచింతలలో 45.62 టీఎంసీలు



అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో నీటినిల్వ 45.62 టీఎంసీలకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి 31057క్యూసెక్కులు వచ్చి ప్రాజెక్టులో చేరుతుంది. ప్రాజెక్టు నుంచి దిగువకు ఒక గేటు ద్వారా 12630 క్యూసెక్కులు వదులుతున్నారు.

44 YEARS OF EDUCATIONAL LEADERSHIP | NAAC A++ ACCREDITED BY GRADE | RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC, STATUTORY BODY OF MHRD | nirf 22 AMONG ALL UNIVERSITIES

KL (DEEMED TO BE UNIVERSITY)

CALLING ALL BIPC STUDENTS

Golden Opportunities are Just a Step Away!

CHOOSE
B.Sc (HONS) AGRICULTURE
ELIGIBILITY:
10+2 WITH 60% IN AGGREGATE



*100 % PLACEMENTS
*for registered and eligible students.

WHY US?

Special Training for Government Jobs:
Get trained to excel in government entrance exams like **IBPS, NABARD, and many other significant banking exams** during the course for a successful public sector career.

Curriculum Focused on Placements
Gain in-demand skills aligned with industry needs, preparing you for government and private jobs.

Support from Idea to Startup
The Center for Innovation, Incubation, and Entrepreneurship (CIIE) guide you at every step, from refining ideas to launching startup, ensuring your entrepreneurial journey is successful.

Avail Up to 25% Merit-Based Scholarships.

Limited Seats Available

POSSIBLE JOB OPPORTUNITIES AFTER B.Sc (HONS) AGRICULTURE
Prepare, succeed in govt exams & earn salary package up to 1-2 lakhs/month!

Government Job Roles:
- Gazetted ranks – Agriculture Specialist Officer
- Agriculture Officer
- Food Safety Officer (FCI - Food Corporation of India)
- Forest Officer (UPSC Exams)
- Soil Conservation Officer
- Horticulture Development Officer
- Dairy Development Officer
- Grameena Banks – Agriculture Officer

Private Job Roles:
- Work in Banking Industry
- FMCG (Food Safety Officer)
- Agribusiness Management Roles
- Agricultural Scientist
- Agricultural Consultancy
- Marketing and Sales Manager
- Food Quality Assurance Manager
- Work in Agri-tech Startups

FOR MORE INFORMATION CONTACT:
+91 799 799 5739 | +91 799 799 6048
+91 799 799 5740 | +91 799 799 8376

ADMISSIONS OPEN FOR 2024-25 AY

13 కిలోల గంజాయి, రూ.72వేలు నగదు స్వాధీనం

పోలీసుల అదుపులో ముగ్గురు



స్వాధీనం చేసుకున్న గంజాయి

నరసరావుపేటటౌన్: అక్రమంగా గంజాయి కలిగిన కేసులో ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 13 కిలోల గంజాయి, రూ.72 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ సీఐ హైమారావు శనివారం తెలిపారు. అందిన విశ్వసనీయ సమాచారం మేరకు.. బరంపేట బైపాస్ రోడ్‌లో దాడులు నిర్వహించి అక్రమంగా గంజాయి కలిగిన ముగ్గురిని అదుపులో తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి గంజాయి, నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకోగా కేసులో ప్రమేయం ఉన్న మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. గంజాయి సమాచారం తక్షణం పోలీసులకు తెలియజేయాలని కోరారు.

వైద్యులపై దాడులు దుర్మార్గం



కోల్‌కతాలో జూనియర్ మహిళా వైద్యురాలిపై అఘాయిత్యం చేసి దారుణంగా చంపటం హేయమైన చర్య. ఇటువంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. ఎంతటి పెద్ద వారైనా కఠినంగా శిక్షించాలి. రాత్రి సమయంలో ఒంటరిగా మహిళా డాక్టర్లకు డ్యూటీలు కేటాయించకూడదు. కనీసం ఇద్దరు, ముగ్గురు తోడు ఉండే విధంగా డ్యూటీలు వేయాలి. పోలీసులు, సెక్యూరిటీ గార్డుల పర్యవేక్షణ ఉండాలి.

–డాక్టర్ బత్తిన శ్రీరామ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప్పలపాడు, వెల్దుర్తి



విధులకు వెళ్లాలంటే భయంగా ఉంది



వృత్తి రీత్యా ఎంతో మంది మహిళా డాక్టర్లు ఒంటరిగానే విధులకు హాజరవుతుంటారు. పని ప్రదేశంలో వారికి రక్షణ అవసరం. కోల్‌కతా ఘటన తర్వాత రాత్రి వేళల్లో ఒంటరిగా విధులకు వెళ్లాలంటే భయమేస్తోంది. అత్యవసర వైద్య సేవలు అందించి, ప్రాణాలు కాపాడే డాక్టర్లపై దాడులు, అత్యాచారాలు, హత్యాయత్నాలు జరగడం బాధాకరం. కోల్‌కతా సంఘటనను అందరూ ముక్త కంఠంతో ఖండించాలి. నిందితులను కఠినంగా శిక్షించాలి.

–డాక్టర్ నస్రీన్, వైద్యాధికారి, మాచవరం

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

జూనియర్ సివిల్ జడ్జి కేవీవీ సత్యనారాయణ

గురజాల: సెప్టెంబర్ 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి కేవీవీ సత్యనారాయణ కోరారు. స్థానిక కోర్టు భవనాలలో పోలీస్‌లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులు ఉంటే సత్వరమే కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

సబ్‌జైలును తనిఖీ చేసిన జూనియర్ సివిల్ జడ్జి

స్థానిక సబ్ జైలును జూనియర్ సివిల్ జడ్జి కేవీవీ సత్యనారాయణ శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్‌జైలులో ఉన్న వంట గది, పరిసరాలను పరిశీలించారు. భోజనం, మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు.



లోక్ అదాలత్ గురించి మాట్లాడుతున్న న్యాయమూర్తి

రంగస్థల నటి బండారు పద్మ మృతి



అద్దంకి: ప్రఖ్యాత కళాకారుడు అద్దంకి వాసి బండారు రామారావు, సుశీల కుమార్తె అయిన రంగస్థల నటి, రేడియో ఆర్టిస్టు బండారు పద్మావతి (59) మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. గత కొన్నాళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆమె శనివారం ఆమె నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో తుదిశ్వాస విడిచారు. చంద్రమతి, శ్రీ కృష్ణుడు, నాయకురాలు నాగమ్మ, చింతామణి, తదితర పాత్రలకు పద్మ వన్నె తెచ్చారు. 2 వేలకు పైగా స్టేజీ ప్రదర్శనలు ఇచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు.

కోల్‌కతా ఘటనను నిరసిస్తూ ర్యాలీ

నరసరావుపేటరూరల్: కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ ఏఎం రెడ్డి ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కళాశాల డీన్ లక్ష్మీసురేఖ మాట్లాడుతూ ఈ ఘటనతో యావత్ మహిళా ప్రపంచం దిగ్భ్రాంతికి గురైందన్నారు. దేశంలోని ఏదో ప్రాంతంలో ప్రతి నిత్యం మహిళలపైన అఘాయిత్యాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపైన జరుగుతున్న దాడులపై న్యాయస్థానాలు స్పందించి కఠిన చట్టాలు రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.భార్గవ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి

బెల్లంకొండ: మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వారి రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని గ్రేస్ మహిళా మండలి అధ్యక్షురాలు దుగ్గి కీర్తన తెలిపారు. కోల్‌కతాలో వైద్యురాలిపై జరిగిన దారుణ ఘటనను నిరసిస్తూ శనివారం సాయంత్రం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మహిళా మండలి ఆధ్వర్యంలో చిన్నారులతో కలిసి ఎస్సీ కాలనీ నుంచి ప్రధాన సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. దేశంలో మహిళల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు పోసే వైద్యురాలిపై ఇలాంటి దారుణానికి ఒడిగట్టడం హేయమైన చర్య అని అన్నారు. నిందితులపై కఠిన చట్టాలను అమలు చేయాలని, ఇలాంటి ఘటనలు మరలా ఎక్కడా పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. చట్టాలను సవరించి శిక్షలు కఠినంగా అమలు చేయాలని కోరారు.



నిరసన ర్యాలీలో పాల్గొన్న ఫార్మసీ విద్యార్థులు



బెల్లంకొండలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న చిన్నారులు, మహిళలు

పీఎం జన్‌మన్‌పై అవగాహన కల్పించండి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు
- క్యాంపు కార్యాలయంలో సమీక్ష

నరసరావుపేట: జిల్లాలోని ఆరు మండలాల్లో 51 నివాస ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న చెంచులు లక్ష్యంగా ప్రధానమంత్రి జన్‌మన్ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఐటీడీఏ శ్రీశైలం, గిరిజన సంక్షేమ అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పర్టికులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్ నివాసాల్లో 11 రకాల కనీస వసతుల కల్పన కోసం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం–జన్‌మన్) కార్యక్రమం గురించి ప్రతి చెంచు కుటుంబానికి తెలియజేస్తూ సెప్టెంబరు 20వ తేదీ వరకూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బొల్లాపల్లి, కారెంపూడి, మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, రెంటచింతల ఎంపీడీఓలు ప్రచార కార్యక్రమాల నిర్వహణలో ఐటీడీఏ అధికారులకు సహకారం అందించాలన్నారు. జన్‌మన్ ద్వారా ఇప్పటి వరకూ చెంచుల నివాస ప్రాంతాల్లో కల్పించిన వసతుల వివరాలను రేపటిలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. పథకాలు దక్కని వారిని వ్యక్తిగతంగా గుర్తించి ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరేలా కార్యక్రమం అమలు చేయాలన్నారు. పర్టికులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్ (పీవీటీజీ) సామాజిక–ఆర్థిక స్థితిని మెరుగుపర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. పీవీటీజీల నివాస ప్రాంతాల్లో 11 రకాల కనీసం వసతుల కల్పన చేయడం కార్యక్రమం లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో మొత్తం 12 పీవీటీజీ తెగలు ఉండగా, వారిలో ఒకరైన చెంచులు పల్నాడు జిల్లాలో ఉన్నారన్నారు. జన్‌మన్ ద్వారా కల్పించే 11 కనీస వసతులలో ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు, ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు, సామూహిక నీటి వసతి, ప్రతి ఇంటికీ విద్యుత్, విద్యాలయాలు, హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, మొబైల్ మెడికల్ యూనిట్లు, రోడ్ల నిర్మాణం, టెలికాం కనెక్టివిటీ, మొబైల్ టవర్లు, సోలార్ విద్యుత్ వినియోగం, వయోజన విద్య, నైపుణ్య శిక్షణ, జీవనోపాధి, వన్ ధన్ వికాస్ కేంద్రాలు, మల్టీ పర్పస్ సెంటర్లుతో పాటు ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు ద్వారా గుర్తింపు, ఆరోగ్య బీమా, జీవిత బీమా వంటి ప్రయోజనాలు కలిగేలా చూడాల్సివుందన్నారు. శ్రీశైలం ఐటీడీఏ ఏపీవో సురేశ్, జిల్లా అటవీ అధికారి రామచంద్రరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, హౌసింగ్ పీడీ శివలింగం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఏడుకొండలు, రోడ్లుభవనాలశాఖ ఎస్ఈ రాజానాయక్, అదనపు డీఎంహెచ్‌ఓ మురళీకృష్ణ, నరసరావుపేట, గురజాల డీఎల్డీవోలు వెంకటరెడ్డి, గబ్రునాయక్, డీఈవో వెంకటేశ్వర్లు, మాచర్ల మున్సిపల్ కమిషనర్ అఫ్జల్‌ఖాన్, బీఎస్ఎన్ఎల్ డీఈ చంద్రశేఖర్, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

పీఎఫ్ సమస్యలపై 27న 'నిధి ఆప్‌కే నికత్'

గుంటూరుఎడ్యుకేషన్: గుంటూరులోని ఉద్యోగుల భవిష్యనిధి (ఈపీఎఫ్) ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 27న నిధి ఆప్‌కే నికత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సహాయ పీఎఫ్ కమిషనర్ జీఆర్‌జీఆర్ మాధవ్ శంకర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో ఉదయం 9.30 గంటల నుంచి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు ఇతర వాటాదారులు, లబ్ధిదారులతో పరస్పరం ముఖాముఖి చర్చలు జరుగుతాయని తెలిపారు. పీఎఫ్ భాగస్వామ్య యజమానులందరు విధిగా హాజరై, ఫిర్యాదులు ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. గుంటూరు జిల్లా వడ్లమూడిలోని విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల, మచిలీపట్నం జగన్నాథపురంలోని కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఒంగోలు సమతానగర్‌లోని శ్రీసాయి స్కూల్, ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలోని ఏపీఐఐసీఐఏఎల్ఏ, ఇండస్ట్రియల్ పార్కు, రేపల్లెలోని శ్రీమల్లెల కోటేశ్వర మెమోరియల్ జూనియర్ కళాశాల, నరసరావుపేట మండలం రావిపాడులోని సెయింట్ మేరీస్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు.

ఏసీఏ అండర్-23 సెంటర్ జోన్ క్రికెట్ పోటీలు ప్రారంభం

నరసరావుపేటఈస్ట్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీఏ ఎస్‌కెఆర్‌బీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో శనివారం అండర్–23 అంతర్ జిల్లాల సెంటర్ జోన్ మూడు రోజుల క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. తొలి మ్యాచ్‌లో కృష్ణా, ప్రకాశం జిల్లాల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 72.3 ఓవర్లలో 229 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని అనంత్ కార్తికేయ 158 బంతుల్లో 8 ఫోర్లు, ఆరు సిక్సర్లతో 97 పరుగులు చేసి కొద్దిలో సెంచరీ చేజార్చుకోగా, ఖాజామొహిద్దీన్ 53 పరుగులతో రాణించాడు. ప్రకాశం బౌలర్లు పాశం నవీన్ 5 వికెట్లు, పి.దుర్గాబాలాజీ, జి.పార్థసారథి చెరో రెండు వికెట్లు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు మొదటిరోజు ఆట ముగిసే సమయానికి తన తొలి ఇన్నింగ్స్‌లో 2వికెట్లు నష్టపోయి 38 పరుగులు చేసింది. జి.రోహిత్ 23 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. ఆదివారం రెండవరోజు ఆట కొనసాగనుంది. మ్యాచ్‌ను గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావు పర్యవేక్షించారు.



అనంత్ కార్తికేయ కృష్ణా జట్టు



పాశం నవీన్ ప్రకాశం జట్టు

పట్టణ పేదరిక నిర్మూలనకు సహకరించాలి

మెప్మా రాష్ట్ర డైరెక్టర్ ఎన్.తేజ్ భారత్



తాడేపల్లి రూరల్: రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో పేదరికాన్ని నిర్మూలించేందుకు అందరు ముందుకు రావాలని మెప్మా రాష్ట్ర డైరెక్టర్ ఎన్.తేజ్ భారత్ కోరారు. శనివారం తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో వికసిత్ ఏపీ 2047 కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల ప్రాజెక్ట్ డైరెక్టర్లకు, మెప్మా సిబ్బందికి ఏర్పాటు రాష్ట్రస్థాయి సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్‌బీఎఫ్ సర్వే, ఓఎన్‌డీసీ తదుపరి చర్యలపై సూచనలు చేశారు. స్వయం సహాయక సంఘాలు జీఎస్‌టీ కలిగి ఉండి ఈ కామర్స్ ద్వారా ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడానికి ఓఎన్‌డీసీ ప్లాట్‌ఫాం ఎలా ఉపయోగపడుతుందో మెప్మా సిబ్బంది వివరించేలా ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణ సూచనల మేరకు సంబంధిత లక్ష్యాలను వివరించారు. లక్ష్య సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. సదస్సులో మిషన్ అడ్మిన్ ఆఫీసర్ రామాంజనేయులు, స్టేట్ మిషన్ మేనేజర్లు, అన్ని జిల్లాల ప్రాజెక్ట్ డైరెక్టర్లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II), హైదరాబాద్
1వ అంతస్తు, డి.నం.3-4-1013/A, 1వ అంతస్తు, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్.
టెలిఫోన్: 040-23147100 నుండి 23147107, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in
అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ రవిశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్
ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in, మొబైల్ నం: 9704999825, ల్యాండ్‌లైన్ నం. (ఆఫీస్): 040-23147107

అనుబంధం – IV A (రూల్ 8 (6) మరియు 9(1)కి నిబంధనలు చూడండి)
ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కి నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు చార్జ్‌చేసిన/ తనఖాపెట్టిన స్థిరాస్తుల అమ్మకం.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనంలోకి తీసుకోబడినవని, అవి మెసర్స్ సుప్రజ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ GSR టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్) యొక్క గ్యారంటార్లు: 1) శ్రీ అన్నె నరేంద్ర కుమార్, 2) శ్రీమతి అన్నె హేమ సుధారాణి, 3) శ్రీ జి. శ్రీనివాస రావు, 4) శ్రీమతి గుంటుపల్లి పద్మజ, 5) శ్రీమతి గుంటుపల్లి పద్మావతి, 6) శ్రీ ఎస్. వేణుగోపాల్ రావు మరియు 7) శ్రీ గుంటుపల్లి నాగ రాఘవేంద్రరావు వారి నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయి 16.10.2019 నాటికి మొత్తం రూ.22,36,92,734.64/-(ఇరవై రెండు కోట్ల ముప్పై అరు లక్షల తొంభై రెండు వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే) + 17.10.2019 నుండి కాంట్రాక్చువల్ రేటు వంతున వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ।।వి రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికన 18.09.2024న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత/గ్యారంటార్లు/తనఖాదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరణ, రిజర్వు ధర, డిపాజిట్ చేయవలసిన బయానా, వేలం తేది మరియు సమయాలు మరియు బిడ్ ఇంక్రిమెంట్ మొత్తాలు దిగువ పేర్కొనబడినవి:

అస్తి ఐడి:

A) డాక్యుమెంట్ నం.2946/2011 తేది:06-04-2011 ప్రకారం నమోదైన శ్రీ అన్నె నరేంద్ర కుమార్‌కు చెందిన, గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ, పురుషోత్తంపట్నం గ్రామం వద్ద గల డి.నం.లు 384/1C & 384/1D కలిగిన ఎ.1.00 సెంట్లు లేదా 0.405 హెక్టార్ల విస్తీర్ణం గల మార్పు చేయబడిన భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** విడదల శివ భూమి, **దక్షిణం:** బైర నాగేశ్వరరావు భూమి, **తూర్పు:** బైర జయపతి భూమి, **పశ్చిమం:** అచ్చుకోల చెన్నకేశవులు భూమి.

B) డాక్యుమెంట్ నం.4490/2006 తేది:03-10-2006 ప్రకారం నమోదైన శ్రీ అన్నె నరేంద్ర కుమార్‌కు చెందిన, గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ, పురుషోత్తంపట్నం గ్రామం వద్ద గల డి.నం.లు .383/2A, 383/2C1, 383/2C2 మరియు 383/2C3 కలిగిన ఎ.2.85 సెంట్ల విస్తీర్ణం గల మార్పు చేయబడిన భూమి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** దేవిరెడ్డి రామచంద్రుడు మరియు తోట కోటేశ్వరరావు భూమి, **దక్షిణం:** అచ్చుకోల చెన్నకేశవులు మరియు ఇతరుల భూమి, **తూర్పు:** విడదల సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **పశ్చిమం:** పొలిమేర డొంక.

(RDO నరసరావుపేట వద్ద నమోదైన ప్రొసీడింగ్స్ నం.D.Dis.7966/2013-A తేది: 14-11-2013 ప్రకారం మొత్తం ఎ.3.85 సెంట్ల భూమిలో ఎ.3.76 సెంట్ల వ్యవసాయ భూమి వ్యవసాయేతర భూమిగా మార్చుచేయబడింది).

రిజర్వు ధర: రూ.1,58,00,000/-; బయానా: రూ.15,80,000/-; బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,00,000/-
వేలం తేది: 18.09.2024, వేలం సమయం: ఉ.11.00 గం. నుండి మ.12.00 గం.

అస్తి తనిఖీ తేది మరియు సమయం:
03.09.2024 నుండి 04.09.2024 వరకు ఉ.11.00 గం. మరియు సా.4.00 గం. మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో.

బయానా చెల్లింపు: బిడ్డర్లు తమ మొబైల్ నంబరు మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగిస్తూ https://ebkray.in/ లో తమంతటతాము నమోదు చేసుకోవాలి e-KYCలో భాగంగా డాక్యుమెంట్లు సిస్టమ్ ద్వారా తనిఖీ చేయబడతాయి కాబోరు బిడ్డర్లు/ కొనుగోలుదార్లు వేలం సమయంలో/ తగినంత ముందుగా అతని గ్లోబల్ EMD వ్యాలెట్‌లో ఆన్‌లైన్ విధానం ఉపయోగిస్తూ (అనగా NEFT/Transfer/UPI/నెట్ బ్యాంకింగ్) బయానా మొత్తాన్ని బదిలీ చేయాలి. గ్లోబల్ EMD వ్యాలెట్‌లో బయానా మొత్తం అందుబాటులో లేనట్లయితే బిడ్ వేయుటకు సిస్టమ్ అనుమతించదు. రిజిస్ట్రేషన్, KYC డాక్యుమెంట్ల తనిఖీ మరియు వ్యాలెట్‌లో బయానా బదిలీని వేలానికి తగినంత ముందుగా పూర్తిచేయాలి. బిడ్డర్లు ఒకటి లేదా అన్ని అస్తులకు అఫర్లు ఇవ్వవచ్చును. అతని వ్యాలెట్‌లో తగినంత బయానా ఉన్నప్పుడు మాత్రమే అసక్తి గల బిడ్డరు ఇ-వేలం తేదీన బిడ్ వేయగలుగుతారు. బిడ్డరు యొక్క గ్లోబల్ వ్యాలెట్‌లో బిడ్డింగ్ సమయంలో తగినంత మొత్తం (>=బయానా మొత్తం) ఉండాలి. ఒకటికంటే ఎక్కువ అస్తుల కొరకు అఫర్లు ఉన్నచో బిడ్డర్లు ఒక్కొక్క అస్తి కొరకు బయానా మొత్తం డిపాజిట్ చేయాలి.

1. అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించి ఏవేని స్పష్టీకరణలు లేదా తదుపరి వివరాల కోసం కాబోరు బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్-II, హైదరాబాద్-500027, ఫోన్ నం.040-29807107 వారిని సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ అమోదిత రిజొల్యూషన్ ఏజెంట్ మెసర్స్ గుడ్‌విల్ అసోసియేట్స్, సెల్ నం. 9949901281 లేదా 9666247000 వారిని కూడా సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ అమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ PSB Alliance, వెబ్ పోర్టల్ https://ebkray.in హెల్ప్‌లైన్ +91 8291220220, e-mail: support.ebkray@psballiance.com వారిని కూడా ఇ-వేలం తేది కంటే ముందుగా సంప్రదించవచ్చును.
2. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ 1. https://bank.sbi/, www.sbi.co.in 2. https://ebkray.in/లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.
3. గమనిక : ఇ-వేలం తేదీకి ముందు బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనట్లయితే పైన తెలిపిన తేదీన అస్తి యొక్క ఇ-వేలం అమ్మకాన్ని నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
4. సదరు అమ్మకం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించిన నియమాలు/ నిబంధనలకు లోబడి ఉంటుంది.

తేది: 19.08.2024 | సం/- అధీకృత అధికారి & AGM
ప్రదేశం: హైదరాబాద్ | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAMB-II, హైదరాబాద్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION
■ ప్రైవేట్ 10th, ఇంటర్(సింగిల్ సిట్టింగ్ అన్ని గ్రూపుల) B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, M.B.A పాస్ గ్యారంటీ సంప్ర।। లక్ష్మీపురం మెయిన్ రోడ్డు గుంటూరు. 9542542110

COACHING
■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ (EAPCET-2025 AP&TS). అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర: శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

DISTANCE EDUCATION
■ ఓపెన్ 10th, ఇంటర్ & B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA లకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801

HOME TUTIONS
■ Inter/ EAPCET/ NEET / X- రెగ్యులర్, డిస్టెన్స్ బయోలజి, జువాలజి, బోటనీ,6th - 10th-డిప్లొమా,IIT, కెమిస్ట్రీ హోమ్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర: 95025 47748

REAL ESTATE
■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ఫ్లాట్స్ అ/కొ సంప్ర। జనచైతన్య ఫ్లాట్స్ మా ప్రత్యేకత. 7382396677

■ దేవాపురం 4వలైను, గాంధీబొమ్మ దగ్గర 96గ।। (16x48)తూర్పుఫేసింగ్ ఖాళీస్థలం అమ్మబడును మరియు అశోక్ నగర్ 4/3 సాయి వెంకటేశ్వర టవర్స్ నందు లగ్జరీ సింగిల్ బెడ్ రూమ్ ఫ్లాట్ 808 Sft సౌత్ ఫేస్ అమ్మకం 98493 03836

■ గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్లు, స్థలాలు, పొలాలు, ఫ్లాట్లు, అమ్మదలచినా కొనదలచినా సంప్రదించగలరు. 62814 94079

■ గుంటూరు సిటీ లిమిట్స్‌లో డెవలప్‌మెంట్స్ కొరకు స్థలములు కావలెను. కాంట్రాక్ట్ పద్ధతిలో ఇళ్లు కట్టించి ఇవ్వబడును. స్పందమాత ఎంటర్‌ప్రైజెస్, గుంటూరు. 98850 43899

■ గుంటూరు సిటీలో 1000Sft, 2BHK 25 లక్షలు & 2000 Sft, 3BHK Duplex House 1.2 Cr & తాడేపల్లిలో 1611 Sft 3 BHK 68 లక్షలు 9966960009

■ గుంటూరు GMCకి 4KM పరిధిలో Open Plots కలవు. 100చ।।గ।। కేవలం 5 లక్షలు మాత్రమే. సంప్ర।। 99662 31242, 9676723124

■ విజయవాడ to హైదరాబాద్ హైవే ఫేసింగ్ కమర్షియల్ ల్యాండ్ 4 ఎకరాలు కలదు. ఐకానిక్ బ్రిడ్జికి 300మీటర్స్‌లో కోర్‌క్యాపిటల్ అమరావతికి 7కి.మీ దగ్గరలో. సంప్ర: 93477 56501.

FLAT FOR SALE
■ బ్రాడీపేట 6/19 Rainbow Rich Land సూపర్‌డీలక్స్ 3 BHK 1800 Sft తూర్పు ఉత్తరం ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధముగా కలవు. సంప్ర: 9704139333, 9885700115

■ గుంటూరు, పట్టుగుంట నుండి లాలుపురం రోడ్, గురుదాద్రి పై ఫెయిర్‌లో 1080చ।।అ।।ల 2 బెడ్రూమ్ ఫ్లాట్ SBI ఈ-వేలం ద్వారా అమ్మకాని కి కలదు. ఆక్షన్ తేది: 30.08.2024, రిజర్వు ధర: 19.17లక్షలు, ఫోన్ : 9347544565

■ వర్షిత నివాస్: ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వేగేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 40 లక్షలకే. ఫోన్: 98481 10543, 70936 09070.

HOUSE FOR SALE
■ లాలాపేట మహేష్ కో-ఆపరేటివ్ బ్యాంకు వెనుక, మేదర బజార్ నందు 95 గజాల ఉత్తరం ఫేసింగ్ G+2 కమర్షియల్ + రెసిడెన్షియల్ హౌస్ అమ్మకంనకు కలదు. ఫోన్ : 88852 04816

■ పడమర ఫేసింగ్ డూప్లెక్స్ హౌస్ (23.8x30 =79 చ।।గ।।)అమ్మకమునకు కలదు. కూర్చొని ఉన్న గాంధీ బొమ్మ దగ్గర, ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేస్-1, గుంటూరు. సంప్ర: 7075399999

LAND FOR SALE
■ బాపట్ల బైపాస్‌కి దగ్గరలో 52సెంట్ల స్థలం ఒకే బిట్ అమ్మబడును. సంప్ర।। ఆర్.సి.రెడ్డి. 9885234290, 7842666538

PLOT FOR SALE
■ CRDA ప్లాట్లు : గుంటూరు, అమరావతి రోడ్డులో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వెనుక 30, 40 అ।।రోడ్లు & VJA, బందరు రోడ్డు, బైపాస్‌కి, కంకిపాడు టోల్‌గేట్‌కి దగ్గర. బ్యాంక్ లోన్ & EMI 98665 93312

■ గుంటూరు గోరంట్ల లాంఫామ్ ఎదురు అంజలి-3వ లే అవుట్‌లో Plot No-420 అమ్మబడును. సీడ్ క్యాపిటల్ గజాలు 100, 200, 400 అమ్మదలచిన వారు సంప్రదించండి. 9866410052.

PLOT WANTED
■ తెనాలి మరియు తెనాలికి 5కి.మీ చుట్టుప్రక్కల ఇల్లు/ఇల్లు కట్టుకోవడానికి మాకు స్థలం కావలెను. అమ్మదలచిన వారు సంప్ర।। 9908163085, 9704922664 నో బ్రోకర్స్.

TOLET
■ గుంటూరు, అరండల్‌పేట 11/2లో నూతనంగా నిర్మించిన బిల్డింగ్ నందు గ్రౌండ్, 1st, 2nd, 3rd floor లు ఫ్లోర్ వైజ్‌గా గాని, మొత్తంగా గాని ఆఫీస్‌లకు, బ్యాంకులకు అద్దెకు ఇవ్వబడును. కార్ పార్కింగ్ కలదు. 4th floor 2BHK రెసిడెన్స్‌కి ఇవ్వబడును. 99087 40534

■ గుంటూరు బృందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్, రెండు పెట్రోల్ బంక్‌ల మధ్య ఉన్న కోస్టల్ బ్యాంక్ పైన 1వ ఫ్లోర్‌లో-2200 Sft ఆఫీసులకు/ కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. సెల్లార్ సౌకర్యం. 98490 94439.

■ గుంటూరు చంద్రమౌళినగర్ 3/1 నందు 1వ అంతస్థులో 3 రూములు, హాలు విత్ ఎటాచ్డ్ బాత్ రూమ్, 2వ అంతస్థులో పెద్ద హాలు కమర్షియల్ పర్పస్‌కు బిల్డింగ్ అద్దెకు కలదు. 8465901139

ఈ శీర్షికలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

SERVICES

AGRI BUSINESS
■ గుంటూరు Ch.పేట హైవేలో బోయపాలెం దగ్గర మంచినీటి వసతి గల పొలం మరియు డైరీ ఫార్మ్ & కోళ్ళ ఫారంలకు పనికి వచ్చు 10000 చ।।అ।। షెడ్స్ అద్దెకు కలవు 7095301212

BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్‌ప్లేట్స్ & LED మిషన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 8810515624, 8800496710

పచ్చళ్ళు అమ్మబడును
■ కమీషన్ మీద మీ పెట్టుబడితో భీమవరం నాన్ వెజ్ పచ్చళ్ళు (20 రూ।।లు, 30 రూ।।లు మాత్రం) మార్కెటింగ్ కొరకు సేల్స్ రిప్స్ కావలెను. (టార్గెట్ లేదు శాలరీ TA+DA) సంప్రదించండి. 86396 49728

BOREWELLS
■ విజయబోర్‌వెల్స్:4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర: హరిహరమహల్ ఎదురుగా LVR క్లబ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

WANTED
■ డాన్‌బోస్కో ఐ.టి.ఐ. నందు పనిచేయుటకు ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రక్టర్, ఆఫ్‌సెట్ ఆపరేటర్, డి.టి.పి. డిజైనర్ మరియు బైండర్ కావలెను. వివరములకు 9866113331, 9491012000

■ శ్రీ శాంతి హోమ్‌కేర్ నందు పని చేయుటకు ఆయాలు, నర్సింగ్ కేర్‌టేకర్స్ & బేబికేర్‌లో అనుభవం గల లేడీస్ కావలెను. జీతం: 16000/- సంప్ర: 7995123705, 9618485329

■ గుంటూరులో పనిచేయుటకు ఆటోడ్రైవర్లు పార్ట్ టైం/ ఫుల్ టైం డెలివరీ బాయ్స్ ఏరియాల వారీగా కమీషన్ బేసిక్ పై లైవ్ సేల్స్ మెన్ కావలెను. 90322 80008

■ MNC Company Part time / Full time opportunity. 18 years above, Students, Employes, House wifes, Retired People are eligible. If your intrested 8464846673

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ / పురుషులు కావలెను. Qul:10th–డిగ్రీ, Sal: 20k-30k మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692

■ అకౌంటెంట్ కావలెను. టాలీ తెలిసిన లేడీ అకౌంటెంట్ గుంటూరు సిటీలో మా ఆఫీస్ నందు పనిచేయుటకు ఆసక్తి కల వారు సంప్ర।। 9701689312

■ Wanted Qualified and Experienced Teachers for 1 to 5th Classes All Subjects. Sumedha High School, Nggo's Collony, Guntur. 94408 84154

■ గుంటూరు రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవంగల కాంటినెంటల్, చైనీస్, పిజా, బర్గర్, మాగి, అన్ని రకాల స్నాక్స్ చేయుటకు చెఫ్ మరియు అసిస్టెంట్ కావలెను. 8465901139

■ ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పని చేయుటకు BDM'S కావలెను. అర్హత: ఏదేని డిగ్రీ, జీ:20k-30k, Experience : 2 years వారికి ప్రాధాన్యత 9949347801, 8466881227

■ DMLT, DMPHA, DANS, DRGA, DMIT, DMOT Course లకు అడ్మిషన్లు జరుగుతున్నవి సంప్రదించండి. M.S. Paramedical College Gorantla,Guntur.9390751544, 7386706839

■ గుంటూరు కొత్తపేటలోని హాస్పిటల్ నందు నర్సింగ్ చదివిన లేడీ స్టాఫ్, లోకల్ ఆయాలు మరియు 10thపాస్ అయిన లోకల్ యువకులు కావలెను 79977 77108

■ డ్రైవర్స్ కావలెను.(డే మరియు నైట్ షిఫ్ట్) కారు మరియు బస్సు నడిపిన అనుభవం ఉండవలెను. తగిన లైసెన్స్ ఉండాలి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. అర్హతనుబట్టి PF మరియు ESI సదుపాయం కలదు. పనిచేయుస్థలం గుంటూరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 9248722282

■ Montessori E.M School Gnt wanted experienced & qualified English Medium Teachers & P.E.T. 6305028254

■ తెనాలిలోని ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు స్త్రీ/పురుషులు ICU స్టాఫ్ మరియు నర్సింగ్‌స్టాఫ్ కావలెను. V కార్డియాక్ హాస్పిటల్ TBరోడ్,తెనాలి. 08644-220001, 9666354489

■ [illegible] నందు పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్& పిండివంటలు తయారు చేయుటకు హెల్పర్స్ కావలెను. టైమ్: [illegible] రోజువారి జీతం. 9396971898

■ ప్రముఖ లిమిటెడ్ పాల డైరీ నందు తెనాలి పొన్నూరు, చీరాల, చిలకలూరిపేట, గుంటూరు, అమరావతిఏరియాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌కావలెను.వెంటనేసంప్ర 8143579659

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థకు చీరాల నూతన బ్రాంచిలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల ఎగ్జిక్యూటివ్స్ 35సం।।లు & లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం 15 వేలు ఇన్సెంటివ్స్ కలదు. Ph. 77025 14054

Incharge and Admin. Apple Play & Foundation School, Maruti Nagar, 2nd line, Gujjanagundla, Guntur 9848796113, 6301036083

■ AVR వెహికల్ లోన్స్, హోంలోన్స్‌లో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు గుంటూరు, నరసరావుపేటకి అర్జంట్‌గా కావలెను. Q: ఇంటర్ ఆపైన. Exp. 0to2 96082 55415

■ సెక్యూరిటీ గార్డ్స్ కొలనుకొండ, మంగళగిరి పరిసర ప్రాంతాలలో 12 గం. Qly: 10th పాస్, వ 50 సం.లు లోపు జీతం 13000 + PF, ESI 9491771179, 9490380213

■ హరేకృష్ణ హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం, జీ. 18K. ఫోన్: 9640258899, 9640468899

■ MS కంపెనీలో ఇంటి వద్దనే ఉండి టెలికాలింగ్ చేయుటకు పార్ట్ టైం / ఫుల్ టైం, మేల్ / ఫీమేల్ కావలెను. Qly: 10th, జీతం: 16000 to 18000. ఫోన్: 9550853907,8885238709

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు,వాచ్‌మెన్స్,హౌస్‌కీపింగ్, భార్యాభర్తలు కావలెను. 9391036931, 9246585901

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.